నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

మంచిర్యాల

కుమ్రం భీం ఆసిఫాబాద్

శనివారం 21 అక్టోబర్ 2023
SATURDAY, OCTOBER 21, 2023

MANCHERIAL
KUMURAM BHEEM ASIFABAD




# సేవలకు సలాం..

- విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీసులు
- నేడు అమర వీరుల సంస్మరణ దినం ..2లో

***పోలీస్.. అంటే గాంభీర్యం.*** తెగువకు.. త్యాగానికి పర్యాయం. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసులు మాత్రం మేల్కొని, కాపలా కాస్తుంటారు. శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఎందరో ప్రాణ త్యాగాలు చేయగా, వారిని స్మరించుకునే రోజు వచ్చింది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్స వం నిర్వహించనుండగా, పోలీసుశాఖ అన్ని ఏర్పా ట్లు చేసింది. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై వీరుల సేవలను గుర్తు చేసుకొని.. నివాళులర్పిం చనున్నారు. ***- చెన్నూర్ టౌన్, అక్టోబర్ 20***



## జంగుబాయి సన్నిధిలో ముందస్తు దసరా



- ఉమ్మడి జిల్లా నుంచి తరలివచ్చిన భక్తజనం
- నవధాన్యాలతో అమ్మవారికి నైవేద్యం
- సంప్రదాయ వాయిద్యాల నడుమ పూజలు ..8లో

కెరమెరి : జంగుబాయి గుహలో పూజలు చేస్తున్న భక్తులు

**ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో రేషన్ లబ్ధిదారులు**

| | |
|---|---|
| మంచిర్యాల | 2,19,403 |
| నిర్మల్ | 2,08,312 |
| ఆదిలాబాద్ | 1,91,889 |
| ఆసిఫాబాద్ | 1,26,922 |



# గరీబోనికి సన్నన్నం

**రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీకి నిర్ణయం**

- మ్యానిఫెస్టోలో విప్లవాత్మక హామీ ఇచ్చిన బీఆర్ఎస్
- అక్రమ దందా, రీ సైక్లింగ్‌కు చెక్
- ఉమ్మడి జిల్లాలో 7.46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం
- సర్కారు నిర్ణయంపై సర్వత్రా హర్షం ..2లో

**అన్ని వర్గాల సంక్షేమమే** ధ్యేయంగా పాలన సాగిస్తున్న రాష్ట్ర సర్కారు, ఇటీవల విడుదల చేసిన మ్యానిఫెస్టోలో మరో విప్లవాత్మక హామీనిచ్చింది. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తే తెల్ల రేషన్‌కార్డులున్న కుటుంబాలన్నింటికీ సన్న బియ్యం పంపిణీ చేస్తామని ప్రకటించింది. ఇప్పటికే గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్నన్నం పెడుతుండగా, తాజా నిర్ణయంతో గరీబోనికి కడుపునిండా భోజనం అందనున్నది. ఉమ్మడి జిల్లాలో 7.46 లక్షల కుటుంబాలకు ప్రయోజనం చేకూరే అవకాశముండగా, సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ***- మంచిర్యాల, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)***

### పేదల పాలిట దేవుడు

వాంకిడి,అక్టోబర్ 20 : మన ముఖ్యమంత్రి కేసీఆర్ సార్ పేదల పాలిట దేవుడు.. మాలాంటోళ్లను కన్నబిడ్డల్లా చూసుకుంటున్నడు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిచిన వెంటనే పేదలకు సన్నబియ్యం అందిస్తామని మ్యానిఫెస్టోలో ప్రకటించారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. ఇప్పుడిచ్చే దొడ్డు బియ్యం సరిగా తినలేక పోతున్నం. సన్న బియ్యం ఇస్తే మాలాంటోళ్లకు ఎంతో మేలు చేసిన వారవుతారు.

**- కుమ్రం తుర్జుబాయి, బంబార**





బీఆర్ఎస్‌లో చేరిన వారితో కలిసి జై కొడుతున్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప



కెరమెరి : కుమ్రం భీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు

# బీఆర్ఎస్‌కు నీరా'జనం'

**ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థులు**

- లక్సెట్టిపేటలో భారీ ర్యాలీ.. అనూహ్య స్పందన
- పాల్గొన్న ఎంపీ వెంకటేశ్, ఎమ్మెల్సీ భానుప్రసాద్, మాజీ ఎమ్మెల్యే అరవిందరెడ్డి, ఎమ్మెల్యే దివాకర్‌రావు
- బెల్లంపల్లిలో చిన్నయ్య, సిర్పూర్‌లో కోనేరు కోనప్ప..
- గిరిగూడేల్లో పర్యటించిన కోవ లక్ష్మి, ఆత్రం సక్కు
- ఆయా చోట్ల కాంగ్రెస్, బీజేపీల నుంచి వందలాది మంది చేరిక ..8లో

***మంచిర్యాల, కుమ్రం భీం*** ఆసిఫాబాద్ జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ హవా కొనసాగుతున్నది. ఎమ్మెల్యే అభ్యర్థులు ప్రచారంలో దూసుకుపోతుండగా, ప్రజానీకం నీరాజనం పడుతున్నది. ఇటీవల లక్సెట్టిపేట జడ్పీటీసీ ముత్తె సత్తయ్య మంత్రి కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరగా, శుక్రవారం లక్సెట్టిపేట కేంద్రంలో ఎంపీ వెంకటేశ్‌నేతకాని, మంచిర్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి, ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ భానుప్రసాద్, మాజీ ఎమ్మెల్యే గడ్డం అరవిందరెడ్డి, ఎమ్మెల్యే దివాకర్‌రావు శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించగా అనూహ్య స్పందన వచ్చింది. ఇక బెల్లంపల్లిలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రచారం చేయగా, ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని జోడేఘాట్, కొలాంగూడ, పెద్ద పాట్నాపూర్, చిన్న పాట్నాపూర్, బాబేఝరి, మహారాజ్‌గూడ, శివగూడ, పాటగూడ, పిట్టగూడ, టోకెన్‌మోవడ్ గ్రామాల్లో జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మి, ఎమ్మెల్యే ఆత్రం సక్కు పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి సర్కారు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. సిర్పూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తనదైన శైలిలో ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇక ఆయా చోట్ల వందల మంది కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు గులాబీ కండువాలు కప్పుకున్నారు.

***- మంచిర్యాల ప్రతినిధి/కుమ్రం భీం ఆసిఫాబాద్, అక్టోబర్ 20 (నమస్తే తెలంగాణ)***



బెల్లంపల్లి : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



లక్సెట్టిపేట : ర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే దివాకర్ రావు, ఎంపీ వెంకటేశ్ నేతకాని, ఎమ్మెల్సీ భాను ప్రసాద్‌రావు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు